బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీమంత్రి

పెద్దమందడి, జనవరి 8: మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పానుగంటి పెంటయ్య ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందని అమ్మాయి చదువులను నేను చూసుకుంటానని అధైర్యప డొద్దని వారికి మనో ధైర్యం కల్పించారు. అదేవిధంగా ఇన్సూన్స్ కల్పిస్తానుని మాజీ మంత్రి చెప్పారు. అదేవిధంగా మండలంలోని బలిజపల్లి, జంగమాయిపల్లి గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వడ్డె బాల్‌చంద్రయ్య, రాములు, ఫాతిమాబేగం, చిట్టెమ్మ, రాములు కుటుంబాలను మాజీ మంత్రి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ జెడ్పీ టీసీ రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాను గంటి సురేశ్, బీఆర్ఎస్ నాయకులు విట్ట శశివర్ధన్ రెడ్డి, కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి, జయంతి, రఘువర్ధన్‌రెడ్డి, గోవర్ధన్, సురేశ్, వీరోజు రావు, నాగేంద్రం, గోవర్ధన్, కొమ్ము చెన్నయ్య, విట్ట సంజీవరెడ్డి, పానుగంటి రాజు, సత్యం, నరేశ్, కార్తీక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ మంత్రి

వనపర్తి టౌన్, జనవరి 8 : మండలంలోని కిష్టగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శివనారాయణ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేశాడని గుర్తు చేసుకున్నారు. అయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నాయకులు అశోక్, మాణిక్యం, ధర్మానాయక్, చిట్యాల రాము ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

అయిజ, జనవరి 8 : మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు, హైలెవల్ వంతెన, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌కు రహదారి, 30 పడకల దవాఖాన భవనంలో మౌలిక వసతుల కల్పన వంటి పనులు సత్వరమే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బుధవారం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆర్‌అండ్‌బీ రోడ్డు, హైలెవల్ వంతెన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రహదారి, 30పడకల దవాఖాన భవనంలో చేస్తున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలోని పెద్దవాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులు, బీటీ పనులు ఈ నెల 26 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. అంబేద్కర్ చౌక్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిన డివైడర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ.3కోట్ల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు బీటీరోడ్డు నుంచి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పీహెచ్ సీలో వసతుల కల్పన, రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది కొరత తదితర అంశాలను డీఎం హెచ్‌వోను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, ఇంజినీర్లతో సమావేశమై అభివృద్ధి పనులు పూర్తికి నిధుల సమీకరణపై సమీక్ష చేశారు. వెంకన్నకట్ట నుంచి ఎస్సీ కాలనీ వరకు చేపట్టనున్న సీసీరోడ్డును కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, కమిషనర్ రాజయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రగతి, డీఈ కిరణ్‌కుమార్, డీఎంహెచ్‌వో సిద్ధప్ప, మున్సిపల్ ఏఈలు గోపాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి సిబ్బంది కేటాయించాలి..

పీహెచ్ సీకి అదనంగా సిబ్బందిని కేటాయించాలని అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు కలెక్టర్ సంతోష్‌ను కోరారు. బుధవారం కలెక్టర్‌కు అఖిలపక్ష కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. పీహెచ్ సీలో వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి కొరత తీవ్రంగా ఉందని వివరించారు. వేలాదిమంది రోగులు వైద్యసేవలు పొందుతున్నారని, ప్రభుత్వం వసతులు కల్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు. పీహెచ్ సీకి కావాల్సిన సిబ్బందిని నియమించడం తోపాటు తాగునీటి కొరత తీర్చేందుకు చర్యలు తీసుకుంటానుని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అయిజలో ముప్పై పడకల దవాఖాన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ఎంఈవోల పనితీరు మారకుంటే చర్యలు

వడ్డేపల్లి, జనవరి 8 : ఎంఈవోల పనితీరు మారకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ సంతోష్ అన్నారు. శాంతినగర్‌లోని డిగ్రీ కళాశాలలో బుధవారం ఎంఈవోలు, హెచ్ ఎంలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా పాఠశాలలను సందర్శించి పనితీరును మెరుగుపర్చడంలో ఎంఈవో విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా అయిజ ఎంఈవో పనితీరు మెరుగుపర్చుకోవాలని ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని, ఉత్తీర్ణతశాతం పెరగాలని సూచించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ నర్సింహారావు, డీఈవో అబ్దుల్‌ఘని తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



చేపల సంచార వాహన తాళాలు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జనవరి 8 : మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా వాహనానికి సంబంధించిన తాళాన్ని లబ్ధిదారులు రేవులపల్లి గ్రామానికి చెందిన విజయల క్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

మల్దకల్, జనవరి 8 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామానికి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు రాజా రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యారెడ్డి, విక్రంసింహారెడ్డి, వైస్ చైర్మన్ విష్ణు, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, సవారన్న, అజయ్, వెంకటన్న, పరశురాముడు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను రైతులే బొందపెడతారు



తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు, జనవరి 8: రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతన్నలే బొంద పెడతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. రైతుభరోసాపై ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తాసీల్దార్ చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికలప్పుడు ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ.12 వేలకు కుదించి రైతుల పొట్ట కొడుతున్నదని మండిపడ్డారు. మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికే ఏడాది కాలంగా రైతుబంధు రాలేదని విమర్శించారు. గ్రామాల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పూటకో మాట మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మోసం చేసేందుకు చూస్తుందన్నారు. మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్ మాట్లాడుతూ తులం బంగారం, పింఛన్లు, మహిళలకు రూ.2500 ఇప్పటివరకు స్పష్టత లేదన్నారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో రైతులు, ప్రజలకు అండగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు హాశిం, కర్రెశ్రీను, మాసన్న, రియాజ్, జానకిరాముడు, అంజి, శేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్, లక్ష్మన్న, సోంబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, జనవరి 8 : తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమేనని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అలవి కాని హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే ఎనలేని అప్పులు చేసి రాష్ట్రాన్ని సీఎం దివాలా తీయించారరని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో సంపద సృష్టించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో ఉంచారని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, కుంటి సాకులు చూపుతూ రైతు భరోసాను ఎగ్గొట్టడానికి కుయుక్తులు పడుతున్నారని దెబ్బ పొడిచారు. మహిళలకు నెలకు రూ.2500, కల్యాణ లక్ష్మి అదనంగా తులం బంగారం ఏమైందో ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేయాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వనపర్తి టౌన్, జనవరి 8 : రాష్ట్రంలో పేద మహిళలను లక్షాధికారులను చేయడం లక్ష్యంగా స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు అంశంపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ, కొండా సురేఖతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీసీ నిర్వహించారు. వనపర్తి కలెక్టరేట్‌లో నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక బృందాల ద్వారా 1000 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఇందుకోసం ఒక్కో జిల్లాలో 100నుంచి 150 ఎకరాల వరకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ అంశాన్ని ప్రాధాన్యత తీసుకొని కలెక్టర్లు జనవరి 20వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థికసాయం కోసం బ్యాంక్ అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూములల్లో ప్లాంట్‌లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్‌కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని చెప్పారు. ఒక మెగావాట్ ఉత్పత్తిని నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విషయమై జిల్లాలో అప్పటికే 15 ఎకరాల స్థలాన్ని గుర్తించామని, మిగతా భూమిని త్వరలోనే గుర్తిస్తామని బదులిచ్చారు. అదేవిధంగా బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని 20వ తేదీలోగా పూర్తి వివరాలు సమర్పిస్తామని చెప్పారు. సమావేశంలో డీఆర్‌డీవో ఉమాదేవి, డీఏవో రఘునాథ్, అటవీ అధికారి నిఖిల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర అధికారులు ఉన్నారు.

9న డిప్యూటీ సీఎం పర్యటన

జనవరి 9న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి నియోజకవర్గలంలో మొత్తం 7 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. మధ్యాహ్నం కలెక్టరేట్‌లో అధికారుల సమావేశం ఉన్నందున కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, తాసీల్దార్లు రమేశ్‌రెడ్డి, తిలక్‌కుమార్‌రెడ్డి, ఎస్సై , అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మున్సిపల్ బడ్జెట్ పక్కాగా రూపొందించాలి

2025-26 సంవత్సరానికి సంబంధించి మున్సిపల్ బడ్జెట్ పక్కాగా రూపొందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మున్సిపల్ అధికారులు, అకౌంట్స్ ఆఫీసర్లతో బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఇండ్లు నిర్మించుకున్న గృహాలకు ఎప్పటికప్పుడు అసెస్మెంట్ చేసి ట్యాక్స్ వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ప్రాపర్టీ ట్యాక్స్ పెండింగ్ అధికంగా ఉన్నవారికి నోటీస్ జారీ చేసి పెనాల్టితో పాటు ట్యాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు.

ఈవీఎం గోదాంకు పూర్తి భద్రత కల్పించాలి

వనపర్తి టౌన్, జనవరి 8 : ఈవీఎం గోదాంకు పూర్తి భద్రత కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీఎం గోదాం భద్రత విషయంలో మాసవారి తనిఖీల్లో భాగంగా బుధవారం ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోదాము కలెక్టర్ పరిశీలించారు. రిజిస్టరు, గోదాం సీలు పోలీస్ భద్రత అంశాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, ఇతర సిబ్బంది ఉన్నారు.

వీసీకి హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు

డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

గోపాల్‌పేట, జనవరి 8 : ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మండలంలోని ఏదుట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను డిప్యూటీ సీఎం ప్రారంభించి, చెన్నూరులో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, తాసీల్దార్ తిలక్‌కుమార్ రెడ్డి, ఎంపీఈవో శంకర్‌నాయక్ ఉన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ మంత్రికి కృతజ్ఞతలు

గోపాల్‌పేట, జనవరి 8 : బీఆర్ఎస్ సర్కార్‌లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండలంలోని ఏదుట్ల గ్రామానికి 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించారు. ప్రభుత్వం అధికారంలో ఉండగానే సబ్‌స్టేషన్ పనులు వందశాతం పూర్తయ్యాయి. ఎన్నికల కోడ్ వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. గురువారం డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మేఘారెడ్డి సబ్‌స్టేషన్ ప్రారంభించున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించి, ఏర్పాటు చేయించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి బుధవారం మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రావు, కిశోర్, చల్మారెడ్డి, రాములు, యాదగిరి గ్రామస్తులు, రైతులు బుధవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

వివేకానంద జయంతికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

అలంపూర్ చౌరస్తా, జనవరి 8 : ఈ నెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని సొసైటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బుజ్జియాదవ్, సంజీవనాయుడు, సురేశ్, రంగస్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

నాగరాజు (ఫైల్)

అయిజ, జనవరి 8 : ఎండుమిర్చితో వెళ్తున్న బొలేరో వాహన డ్రైవర్ ఆర్టీసీ బస్సును తప్పించబోయి చెట్టును ఢీకొనడంతో బోల్తాపడి ఓ యువకుడు మృతిచెందిన ఘటన కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం అటవీ ప్రాంతంలోని ఘాట్ రోడ్డులో చోటు చేసుకున్నది. మృతుడి బంధువుల కథనం మేరకు.. మండలంలోని పులికల్ తండాకు చెందిన యువ రైతు కుమ్మరి నాగరాజు(28) గట్టు మండలంలోని లింగాపురం చెందిన ముగ్గురు రైతులు ఎండుమిర్చిని గుంటూరులో విక్రయించేందుకు బొలేరో వాహనంలో మిర్చిబస్తాలను లోడ్ చేసుకుని మంగళవారం సాయంత్రం బయలుదేరారు. బుధవారం తెల్లవారు జామున కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం అటవీప్రాంతంలో ఆర్టీసీ బస్సును తప్పించబోయి చెట్టును బొలేరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో నాగరాజుకు బలమైన గాయాలు కాగా డ్రైవర్, ముగ్గురు రైతులకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే బస్సులోని ప్రయాణికులు, ఇతర వాహన డ్రైవర్లు క్షతగాత్రులను కర్నూల్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఘటనపై ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష

- రూ.7వేలు జరిమానా

వనపర్తి టౌన్, జనవరి 8 : హత్యానేరం రుజువు కావడంతో నేరస్తుడికి జీవిత కారాగార జైలుశిక్షతోపాటు రూ.7వేల జరిమానాను విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత బుధవారం తీర్పును ఇచ్చారని ఎస్సీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్టేషన్ పరిధిలోని బాలకిష్టాపూర్‌తండాకు చెందిన ముడావత్ మణెమ్మపై భర్త గోపాల్‌నాయక్ 2020, నవంబర్ 11న పెట్రోల్ పోసి తగులబెట్టి చంపినందున కొడుకు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఆత్మకూరు ఎస్సై ముత్తయ్య కేసు నమోదు చేయగా డిసెంబర్ 20, 2020న ఆమె మృతిచెందగా అప్పటి సీఐ సీతయ్య దర్యాప్తును ప్రారంభించారు. మృతురాలు ఇచ్చిన మరణ వాంగ్మూలంపై విచారణ జరిపి భార్యను వేధింపులకు గురిచేసి పెట్రోల్ పోసి చంపిన నిందితుడు ముడావత్ గోపాల్‌పై అప్పటి సీఐ చార్జ్‌షీట్ ఫైల్ చేశాడు. ప్రస్తుత సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.గోపాల్‌రెడ్డి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున జిల్లా ప్రధాన జడ్జి తీర్పును వెలువరించనట్లు ఎస్సీ తెలిపారు. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడడంలో పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను , కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్సీ అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు. నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరని, ప్రజలు ఎవరూ చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్సీ తెలిపారు.

యువతి ఆత్మహత్య

ఖిల్లా ఘణపురం, జనవరి 8: మండలకేంద్రానికి చెందిన చెర్క రేవతి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై సురేశ్‌గౌడ్ కథనం ప్రకారం రేవతి(22) ని అదే గ్రామానికి చెందిన గండ్ల భానుప్రకాశ్ కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని కొద్దిరోజుల కిందట గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ చేశారు. అయినప్పటికీ భానుప్రకాశ్ ఎలాంటి మార్పు రాలేదని అతని మాటలు నమ్మి రేవతి బంగారు, డబ్బులను కూడా ఇచ్చిందని చెప్పారు. ఇదిలా ఉండగా జనవరి 7న భానుప్రకాశ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో మరో యువతితో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయగా వాటిని చూసిన రేవతి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. భానుప్రకాశ్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు ఆంజనేయులు, నాగరాజు, ప్రవీణ్, అంజమ్మ భాగస్వామ్యం కూడా ఉందని రేవతి తల్లి గోపమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

రేవల్లి, జనవరి 8 : ఉరేసుకొని మహిళ ఆత్మహత్య పాల్పడిన ఘటన మండలంలోని కొంకలపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై రాము కథనం ప్రకారం గ్రామానికి చెందిన సంజీవతో జ్యోతి(26)కి కొన్నేండ్ల కిందట పెండ్లి జరిగింది. ఈ క్రమంలో 8ఏండ్ల కిందట ఆమె భర్త మృతిచెందాడు. అప్పటి నుంచి ఆమె తన ఇద్దరు కుమారులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నది. కొద్దిరోజులుగా తన కుటుంబ సభ్యుల సమస్యల కారణంగా బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె తండ్రి కుర్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 8 : 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసిన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు బుధవారం తెల్లవారు జామున 3:30గంటల సమయంలో కోదండాపూర్ స్టేజి వద్ద తనిఖీలు చేస్తున్న సమయంలో ఒక లారీ అనుమానాస్పదంగా కనిపించగా వెళ్లి తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తే పీడీఎస్ రైస్ లభించిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన సతీశ్ గ్రామాల్లో తక్కువధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి కర్ణాటకకు విక్రయించినట్లు తెలిపారు. మొత్తం 300క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని సివిల్‌సప్లై అధికారి మహర్షి ఫిర్యాదు మేరకు సతీశ్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా ఇటిక్యాల పీఎస్ పరిధిలో 16క్వింటాళ్ల రైస్ స్వాధీనం చేసుకున్న ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. ఇటిక్యాల పీఎస్‌కు చెందిన క